


# నవభూమి

జిల్లా అనుబంధం

21 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## నూతన కాలనీలు, విలీన గ్రామాల

# అభివృద్ధికి ప్రాధాన్యత

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి
- అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం
- 16వ డివిజన్‌లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 20 :** ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ



ఇండ్లలో ఉండేలా చూస్తామని, కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని, పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ జి. గణేష్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగనిరతికి నిదర్శనం

# మన పోలీసు

**ఖమ్మం-నవభూమిబ్యూరో:** పోలీసు కమిషనరేట్ పరిధిలో అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపనున్నారు. 31న జరిగే సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్ జయంతి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఖమ్మం సీపీ సునీల్‌దత్ తెలిపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, స్నేహ పూర్వక పోలీసు వ్యవస్థ వంటి విషయాలను వివరించనున్నారు. సైకిల్ ర్యాలీ, మెగా రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు చేపడతారు.

**ఉమ్మడి జిల్లాలో 22 మంది..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 22 మంది పోలీసులు అమరులయ్యారు. విద్రోహ, నక్సలైట్ల దాడుల్లో మృతి చెందిన పోలీసు సిబ్బందిని అమరవీరులుగా గుర్తిస్తారు. ఏ జిల్లాలో నియమితులైన వారిని ఆ జిల్లాకు చెందిన వారిగా పరిగణిస్తారు.

**ప్రధాన సంఘటనలు..**1992 సెప్టెంబరు 4న రాళ్లవాగు వద్ద ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల నగదు తీసుకెళ్తున్న వ్యానుకు రక్షణగా వెళ్తున్న పోలీసు వాహనాన్ని నక్సలైట్లు పేల్చివేశారు. ఈ ఘటనలో 10 మంది పోలీసు సిబ్బంది మృతి చెందారు. 1992 అక్టోబరు 27న మోతుగూడెం దగ్గర డొంకరాయి రోడ్డుపై తునికాకు లారీ నక్సలైట్లు తగులబెట్టారు. విద్యుత్తు సామగ్రి తీసుకువస్తున్న లారీలో వస్తున్న పోలీసు సిబ్బంది సింధువాడ వద్ద నక్సలైట్లు ల్యాండ్‌మైన్ పేల్చడంతోపాటు, జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక ఎస్ఐ సహా నలుగురు పోలీసులు అమరులయ్యారు. 1997 జనవరిలో కరకగూడెం పోలీసు స్టేషన్‌పై నక్సలైట్లు దాడి చేయగా ఎనిమిది మంది పోలీసులు, ఎనిమిది మంది ఏపీఎస్పీ బెటాలియన్ పోలీసులు అమరులయ్యారు.

**స్మారక స్తూపం..**1997లో ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పూర్తిగా గ్రానైట్ రాయితో పోలీసు అమరవీరుల స్మారక స్తూపాన్ని నిర్మించారు. ఇక్కడ పోలీసు అధికారులు, సిబ్బంది నివాళులర్పించడం ఆనవాయితీ.




## పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?



**గుండాల అక్టోబర్ 20 నవభూమి :** గుండాల మండలం చీమలగూడెం గ్రామం రైతులు గత కొన్ని సంవత్సరాలుగా నీరు లేక పంట నష్టపోతున్నాం అని మొరపెట్టుకుంటున్నా పట్టించుకోని గత ప్రభుత్వం అధికారులు చీమలగూడెం లోని ఉర చెరువులో నీటి కొరత ఏర్పడి వరి పంటకు నీరు అందక గత కొన్ని సంవత్సరాలుగా పంట చేతికి వచ్చే సమయానికి చెరువులో నీరు లేక రైతులకు నష్టం ఏర్పడుతుంది. పంట బోర్లు వేసిన నీరు పడే పరిస్థితి లేదు. ఇప్పుడు ఉన్నటువంటి పాలకులు ప్రభుత్వ అధికారులు మా సమస్యపై దృష్టి పెట్టి ఊర చెరువుకు దగ్గరగా ఉన్న మామిడి తోగు నుండి చెరువుకు కాలువ ఏర్పాటు చేయవలసిందిగా, మల్లన్న వాగు వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దాని నుండి చెరువుకు నీళ్లు వచ్చి పంటలకు నీరు అందజేయాలని చీమలగూడెం రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చీమలగూడెం గ్రామస్తులు కల్తీ సారయ్య( దొర ), మోకాళ్ళ చంద్రయ్య, పాయం నాగేశ్వరరావు, కల్తీ మహేష్, పాయం మోహన్రావు, మోకాళ్ళ ప్రసాద్, దానసరి భాస్కర్, కల్తీ నాగేశ్వరరావు, చింతా వెంకటేశ్వర్లు, కల్తి రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

## నేడు ఐటిడిఏలో గిరిజన దరార్



**కొత్తగూడెం (భద్రాచలం ) అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

### పెన్షనర్ల సంఘం డిమాండ్

**ఖమ్మం నవభూమి అక్టోబర్ 20 :** చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సమస్యలను తక్షణ0పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్ పిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంఘం సమావేశం ఆదివారం స్థానిక రోటరీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. సమావేశంలోపరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సానుకూల ధృక్పథంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం నగదు రూపంలో చెల్లించాలని, పిఆర్సిని సత్వరం విడుదల చేయాలని పుల్లయ్య కోరారు. పెన్షనర్లు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సాయం పొందెందుకు ఇబ్బందులుఎదురవుతున్నాయని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శరత్ బాబు కృష్ణకుమారి, సత్యం, అబ్దుల్ జబ్బార్ గుబ్బల వెంకటేశ్వర్లు గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మృతికి ఎవరు బాధ్యత వహిస్తారు

- పౌర పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటు
- సంస్మరణ సభలో పలువురి ప్రశ్న





**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 20 :** అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా మేధావి ప్రొఫెసర్. సాయిబాబా మృతికి ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు వక్తలు ప్రశ్నించారు. సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన సాయిబాబా సంస్మర సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ ఆయన మరణం పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటు అన్నారు.సామాజిక కార్యకర్త, ప్రశ్నించే గొంతుక కు ప్రజాస్వామ్య దేశంలో భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రముఖ కవిగా, రచయితగా పీడితుల గొంతైట్క నిలిచారన్నారు.ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా సామాజిక అంశాలపై విద్యార్థులను చైతన్య పరిచారన్నార్ను . పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ గోకరకొండ నాగ సాయిబాబా 90 శాతం అంగవైకల్యంతో ఉండి కూడా విద్యార్థులను, ఆదివాసీలను, కార్మిక, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా మేధావి అన్నారు.వివిధ వర్గాల ప్రముఖులు సాయిబాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు ఆర్ వి కుమార్, ఎల్ ఎస్ రెడ్డి, గడ్డం శ్రీనివాసరావు, నజీరుద్దీన్, దుర్గారావు, జీవి రావు తదితరులు మాట్లాడారు. జైలులో ఆయనతో ఎవరినీ కలవనీ యకుండా ఒక చీకటి గదిలో బంధించారన్నారు. అనారోగ్యానికి గురైనా, ఆయనకు వైద్యం కూడా అందించకుండా అమానవీయమైన చర్యలకు కేంద్రం పూనుకుందన్నారు. జైల్లో ఎంత దారుణమైన జీవితాన్ని అనుభవించానో సాయిబాబా కన్నీరు పెడుతూ మీడియాతో చెప్పారన్నారు. జైల్లో ఉన్నప్పుడు వచ్చిన అనారోగ్యమే ఇప్పటి ఆయన మరణానికి కారణమైందన్నారు. గతంలో గిరిజనులకు సేవ చేస్తున్న ఆదివాసి హక్కులనేత స్టాన్ స్వామికి జైలులో అనారోగ్యం వస్తే వైద్యం అందించలేదని గుర్తు చేశారు . ఆయన జైలులోనే చనిపోయారన్నారు. సాయిబాబా జైలు నుంచి విడుదలైన ఆరు నెలల తరువాత మరణించారన్నారు.సర్కారు నియంతృత్వానికి మేధావులు బలి అవుతున్నారన్నారు . సాయిబాబా కేసు దేశంలోనే సంచలనమైందన్నారు. దేశంలో పౌర హక్కులు, న్యాయ ప్రక్రియకు సంబంధించిన అనేక అంశాలను సాయిబాబా మరణం లేవనెత్తిందన్నారు.

### కళ్లోజికి మనోధైర్యం కల్పించిన

# టియూడబ్ల్యూజే (143)

- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్
- కళ్లోజి జయమ్మ చిత్ర పటానికి ఘన నివాళి






**కొత్తగూడెం అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:** తన తల్లిని కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు, టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్-143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కళ్లోజి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి, హైదరాబాద్ సిటి ప్రెసిడెంట్ యోగి, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణకుమార్ మనోధైర్యం కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం గ్రామంలోని కళ్లోజి శ్రీనివాస్ నివాసంలో కళ్లోజి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కళ్లోజి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చంద్ర నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతి కుమార్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యామ్, జనం సాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, మొగిలి, డాక్టర్ తరుణ్, ప్రేమ్ సాగర్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 300 రోజుల పాలనలో.. 3 హామీలకూ గతిలేదు




**భద్రాద్రి కొత్తగూడెం-నవభూమి :** అధికారంలోకొచ్చి 300 రోజులైనా మూడు హామీలను కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ విమర్శించారు. రైతుభరోసా కింద పంటలకు పెట్టుబడి సాయం ఇవ్వలేకనే కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశంలో అజయ్ మాట్లాడారు. ఉత్తుత్తి హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు.. రైతులకు ఇప్పటి వరకూ రైతుభరోసా ఇవ్వకుండా వారిని దగా చేసిందని ఆరోపించారు.

# పిడుగుపాటుకు వ్యక్తికి గాయాలు



**బోనకల్, నవ భూమి, అక్టోబర్ 20:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడుపల్లి నాగేశ్వర రావు తన వ్యవసాయ భూమిలో కూలీలతో పత్తి తీయిస్తుండగా ఆదివారం కురిసిన అకాల వర్షానికి ఒక్కసారిగా మెరుపులతో సమీప ప్రాంతంలో పిడుగు పడింది. దీంతో నాగేశ్వరావు అక్కడికక్కడే కుప్పకూలి స్పృహ కోల్పోయాడు. వ్యవసాయ కూలీలు గ్రామస్తులకి సమాచారం ప్రధమ చికిత్స అందించి ఆటోలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సిపిఐ నాయకురాలు సామ్రాజ్యానికి జమ్ముల నివాళి



**బోనకల్, నవభూమి, అక్టోబర్ 20 :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు, స్వాతంత్ర సమరయోధురాలు మందడపు సామ్రాజ్యం(90) ఇటీవల మృతి చెందారు. ఆమె దశదిన కర్మను కుటుంబ సభ్యులు స్వగృహంలో అదివారం నిర్వహించారు. ముందుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సూర్యదేవర పామిదత్, పారుపల్లి రాఘవులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, సిపిఐ నాయకులు కొంగర రామారావు, పారుపల్లి నరసింహారావు, కొంగర కృష్ణయ్య, మాజీ గ్రామ ఉపసర్పంచ్ పారుపల్లి కరుణ లతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, గ్రామ మాజీ సర్పంచ్ కొంగర అప్పయ్య సహచరులుగా మందడపు పుల్లయ్య, మందడపు సామ్రాజ్యంలు గ్రామ అభివృద్ధిలో ఎనలేని కృషి చేశారన్నారు. గ్రామస్థాయిలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం, పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం కృషి చేశారన్నారు. పేదలు, కష్టజీవులు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పోరాడారన్నారు. యువత కమ్యూనిస్టుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కోరారు. నివాళు లర్పించిన వారిలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, వంగాల నరసింహ, కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, చావా గోపాలకృష్ణ, సిపిఎం నాయకులు మందడపు శ్రీనివాసరావు, పారుపల్లి పూర్ణచంద్రరావు, మందడపు రామారావు, కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు, టిఆర్ఎస్ నాయకులు గాలి కోటయ్య తదితరులున్నారు.

# పాల్వంచలో ఘనంగా నవభారత్ పూర్వ ఉద్యోగుల సమ్మేళనం

**పాల్వంచ అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి, :** పట్టణ పరిధి లోని నవ భారత్ కర్మాగారం లో పని చేసిన పూర్వ ఉద్యోగుల అ పూర్వ సమ్మే ళనం కార్యక్రమం ఆది వారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేష న్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో సంస్థలో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు ఉద్యోగులను కమిటీ శాలువా, పూల బొకేలతో సత్కరించారు. కర్మాగారంలో తమ గత అనుభ వాలను నెమరు వేసు కున్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ మాజీ అడ్మినిస్ట్రేటర్ ఆలీ, కమిటీ సభ్యులు వై సుబ్బారావు, పీవీ సు బ్బారావు, పి ఎస్ ఎన్ రెడ్డి, సమ్మ య్య, ఎన్ పి చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవభారత్ కర్మాగార వ్యవస్థాపకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## నూతన కాలనీలు, విలీన గ్రామాల

# అభివృద్ధికి ప్రాధాన్యత

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి
- అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం
- 16వ డివిజన్‌లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల






**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 20 :** ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లలో ఉండేలా చూస్తామని, కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని, పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ జి. గణేష్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలు బాధ్యత అధికారులదే

**భద్రాద్రి కొత్తగూడెం-నవభూమి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు బాధ్యత అధికారులదేనని, వాటిని అర్హులైన గిరిజనులకు అందేలా చూడాలని దిశ కమిటీ చైర్మన్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశాన్ని శనివారం నిర్వహించారు. శాఖల వారీగా పూర్తి చేసిన, నిర్మాణ దశలో ఉన్న, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రతి పేద, ఆదివాసీ గిరిజన గ్రామాల్లోని గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. పేదరిక నిర్మూలన, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. నియోజకవర్గాల్లోని మారుమూల ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, రోడ్ల సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఉన్నత, గిరిజన సంక్షేమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలు, మాతా, శిశు సంరక్షణ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించాలని, వీటిని కలెక్టర్, ఐటీడీఏ పీవోలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని చెప్పారు. అనంతరం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడారు. సమావేశంలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, అదపు కలెక్టర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మాలోత్ రాందాస్‌నాయక్, జారే ఆదినారాయణ, దిశ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

## మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా

## 25తో ముగిస్తున్న గడువు



**పాల్వంచ అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకానికి జిల్లాలోని అర్హులైన యువకులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్న్‌షిప్ కు ఎన్నికైన యువకులకు స్టైపెండ్ కింద ముందుగా 6 వేల రూపాయలు, అనంతరం ప్రతి నెల 5 వేలు చొప్పున స్టైఫండ్ కేంద్రం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు . పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ పాలిటెక్నిక్ డిప్లొమా, బీకామ్, బీసీఏ, బీబీఏ, బీ. ఫార్మసీ చదివిన 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగి, సంవత్సర ఆదాయం 8లక్షలు లోపు ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దేశం లోని 500 ప్రసిద్ధ కంపెనీలు ఈ ఇంటర్న్‌షిప్ అందించడంలో భాగ స్వాములుగా ఉన్నారని అన్నారు. ఆసక్తి గల యువకులు తమ ఆధార్ కార్డ్ లింక్ అయి ఉన్న ఫోన్ నంబరు తో ఈ నేల 25 లోపు తమ వివరాలు . అను వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటర్న్‌షిప్ పథకానికి ఎన్నికైనా యువకులకు తాము నమోదు చేసుకున్న కంపెనీ, దరఖాస్తుదారుని సొంత జిల్లా లోని తాము నివాసిస్తున్న ప్రాంతంలో ఒక సంవత్సరం పాటు అవకాశం కల్పిస్తారని అన్నారు. అన్నీ వర్గాలకు చెందిన వారు ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఇతర సమాచారం కొరకు 8520860785 కు సంప్రదిం.

# పాల్వంచలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి,:** పట్టణ పరిధి లోని పాలు ప్రాంతాలలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన పాల్వంచ నెహ్రూ నగర్ నివాసి పొదిల నవీన్ కుమార్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పాల్వంచ గట్టాయిగూడెం నివాసి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఇనుపనూరి సూర్యనారాయణ ఆనారోగ్యంతో మరణించారు. ఆదివారం ఆయన భౌతికకాయానికి కొత్వాల పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, వసుమల్ల సుందర్ రావు, తులసీరాం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రెస్ మేనేజ్మెంట్ ఇన్ పర్సనల్ లైఫ్ అండ్

# ప్రొఫెషనల్ లైఫ్ అవగాహన

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు












**కొత్తగూడెం అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి,:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో పని ఒత్తిడిని ఏ విధంగా తగ్గించుకోవాలో తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమం పీఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఇటీవల జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న కొన్ని సంఘటనల దృష్ట్యా పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది, అధికారులలో మానసికంగా దృఢంగా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన జవ్వాది వెంకటేశ్వరరావు గారు అధికారులు మరియు సిబ్బందికి ఒత్తిడిని తగ్గించుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది మరియు అధికారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకుని ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. విధుల నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడిని పెంచుకుని అనవసరంగా ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవద్దని తెలిపారు. పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటే ఒత్తిడి పెరిగే అవకాశం ఉండదని తెలియజేసారు. శారీరకంగా కూడా దృఢంగా ఉండేటందుకు ప్రతిరోజు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివ ప్రసాద్, ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి తక్షణమే

- రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రాస్తారోకో
- మణుగూరు మాజీ జడ్పిటిసి పోషం నరసింహారావు



**మణుగూరు అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి :** రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మణుగూరు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతంగానే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మణుగూరు మాజీ జడ్పిటిసి పోషం నరసింహారావు అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నో అమలు కానీ హామీలను ప్రజలకు ఆశ చూపి, గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క హామి కూడా అమలు చేయ కుండా ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వానికి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు క్రింద 5,000 రూపాయలు ఎకరానికి ఇస్తుంటే, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు సీజన్లలో రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఎకరానికి ఇస్తామని రైతంగానే మోసం చేసి నేటికీ వేయకపోవడం సిగ్గుచేటని, రైతే – రాజు అని కెసిఆర్ ప్రభుత్వం రైతంగానికి అండగా నిలిచిందని ఈ సందర్భంగా అన్నారు. అధికారంలో కి వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నది నిన్న మొన్నటి దాకా సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా, సొంత పత్రికల ద్వారా ఇదిగో అదిగో అంటూ రైతులను మోసపూరిత ప్రకటన ద్వారా మభ్యపెట్టి, ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు మొండిచేయి చూపించే విధంగా ప్రకటన చేయడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు ముత్యం బాబు, ఆడప అప్పారావు, మణుగూరు మండల సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కుంట లక్ష్మణ్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నరసన్న, ఎడ్ల శ్రీనివాస్, బోశెట్టి రవి, తురక రామకోటి,మడి వీరన్నబాబు, అక్కి నరసింహారావు, వీరపనేని చెన్నకేశవులు, రంజిత్, కంభంపాటి శ్రీను, వెంకట సోములు, ఉప్పుతల రామారావు,ఎడవెల్లి వెంకటయ్య, పోడుతూరి విక్రం, వావిలాల నరసింహారావు, జ్యోతి, మాధవి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి

www.epaper.navabhoomi.in

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 20 :,** సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మీల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సండ్ర ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ లోని బోనకల్ రోడ్ నందు ఉన్న శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హాజరై నూతన దంపతులకు పూల బోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి అప్పారావు గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత చౌదరి, కాకర్ల సాయి యశ్వంత్ ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం నాడు ఖమ్మం లో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వర రావు, తాటి వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వైరా బి.ఆర్.ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, జవ్వాజి రవి, తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, కొడగంటి ఆంజనేయులు, ఎదునూరి శ్రీను, గొల్లమందల విజయ్, షేక సైదా, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి, రేగళ్ల కృష్ణప్రసాద్, సింగవరపు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పూర్వ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాల్వంచ అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి :** పట్టణ పరిధి లోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ లో 1985- 86 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్థానిక బొల్లోరిగూడెం లోని జెడ్పీఎస్ఎస్ లో చదివినటువంటి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి సుమారు 105 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాళ్లంతా చిన్న పిల్లలా మారి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఆనందంగా ఆహ్లాదంగా బాల్య జీవితాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. అలనాటి మధుర స్మృతులను గుర్తు తెచ్చుకుంటూ గడిపారు. అందరూ ఒకరికి ఒకరు పరిచయాలు చేసుకుంటూ, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకొని, భావి జీవితాన్ని ఏ విధంగా స్నేహ పూర్వక వాతావరణం లో మరల్చుకోవాలని ఒక చక్కని ఆలోచన కలగచేసుకున్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా కలవాలని నిర్ణఇంచు కున్నట్లు వారు తెలిపారు. గత సంవత్సరం కూడా తామంతా తమ పాఠశాలలో కలుసుకోవటం జరిగిందన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**వైరా అక్టోబర్ 19 నవభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల కులస్థులకు సబ్సిడీపై సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. శనివారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమం, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అందజేశారు. గీత కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీపై రుణాలు, యంత్ర పరికరాలు అందజేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపర్‌టెండెంట్ జనార్ధన్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలు శాఖల అధికారులు, గీత కార్మికులు, పాల్గొన్నారు. వైరా రిజర్వాయర్‌లో చేపపిల్లల విడుదల రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన చేప పిల్లలను ఎంపీ, ఎమ్మెల్యే వైరా రిజర్వాయర్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను కొనుగోలు చేసి వందశాతం రాయితీపై అందజేస్తుందన్నారు. వైరా రిజర్వాయర్‌లో 14లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మత్స్య సొసైటీ చైర్మన్ రహీం, జిల్లా కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైస్ చైర్మన్ సీతారాములు, మున్సిపాల్ కమిషనర్ వేణు, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు. గౌడ కులస్తులకు రక్షణ కవచాల పంపిణీ. బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే గౌడ కులస్తుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి అన్నారు. శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి అధ్యక్షతన జరిగిన రక్షణ కవచాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వంద మంది గీత కార్మికులకు రక్షణ కవచాలు అందించామని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 216 మంది లబ్ధిదారులకు రూ.61, 26,000 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆశ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో 25 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహాలను ఆశ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు దయానంద్, ఎంపీ రఘురాంరెడ్డి అందించారు.

# కనీస ఏర్పాట్లు లేకుండా నిర్వహణ

**ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 19 :** విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికితీసేందుకు, చదువుతోపాటు కళల్లోనూ రాణించేలా ప్రోత్సహించేందుకు నిర్వహించే కార్యక్రమం కళాఉత్సవ్. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించి రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయాలి. దీనికోసం వారం రోజుల ముందు నుంచే విద్యార్థులకు సమాచారం ఇచ్చి సన్నద్ధం చేయాలి. రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలంటే జిల్లాలో అత్యధిక ప్రదర్శనల కోసం కృషిచేయాలి. కానీ దీనికి భిన్నంగా శనివారం ఖమ్మంలోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన కళాఉత్సవ్ 'కళ'లేని ఉత్సవ్‌గా మారింది. నామమాత్రంగా నిర్వహణ. జిల్లాస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో చేయాల్సిన ఏర్పాట్లు లేనేలేవు. సాధారణ కార్యక్రమంలా ముగించారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను ప్రదర్శించే వేదిక ఉత్సాహాన్నిచ్చేలా ఉండాలి. కానీ తిలకించే వారికి, ప్రదర్శించే వారికి వ్యత్యాసం లేకుండా ఉంది. నాపరాళ్లపై విద్యార్థులు నాట్య ప్రదర్శనలు చేశారు. కార్పెట్ కూడా ఏర్పాటుచేయకపోవడంతో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు. ఆరు అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి.. మొదటి స్థానాల్లో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించాలి. ప్రచారం లేకపోవడంతో విద్యార్థుల హాజరు అంతంత మాత్రంగానే ఉంది. కళా ఉత్సవ్ పర్యవేక్షణ బాధ్యతలు కూడా ఒక్కో సంవత్సరం ఒక్కో అధికారికి అప్పగిస్తున్నారు. గతంలో జీసీడీవో, సీఎంవోలు నిర్వహించగా ఈ సంవత్సరం ఏఎంవోకి అప్పగించారు. ఒకరోజు ముందు బాధ్యతలు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంపై ఉన్నతాధికారులు పట్టింపు లేకుండా ఉన్నారు. విద్యాశాఖలో పర్యవేక్షణ లోపంతో ఇటీవల గెజిటెడ్ హెడ్‌మాస్టర్ కాని వ్యక్తితో సర్టిఫికెట్ల పరిశీలన చేయించినా, అమెరికాలో ఉన్న హెచ్‌ఎంకు ఎంఈవో బాధ్యతలు అప్పగించినా, రూ.1.84 కోట్లు స్వాహా చేసినా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. ఈ నెల 8న రాష్ట్ర విద్యాశాఖ నుంచి కళా ఉత్సవ్ నిర్వహించడానికి ఉత్తర్వులు వచ్చాయి. దీంతో ఉత్సవాలు నిర్వహించాలని ఈ నెల 17న ఏఎంవోకి బాధ్యతలు అప్పగించారు. 19న నిర్వహించాలంటూ ఒక రోజు ముందు మాత్రమే బాధ్యతలు ఇవ్వడం పట్ల ప్రాధాన్యం లేదనే అంశం స్పష్టమవుతోంది. ఈ బాధ్యతలు అప్పగించిన ఏఎంవోకే మళ్లీ 18న డీఎస్సీ నూతన ఉపాధ్యాయులతో కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమ బాధ్యతలూ అప్పగించారు. ఆరు అంశాల్లో నిర్వహణ. అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న 9 నుంచి 12 తరగతుల విద్యార్థులు ఈ కళా ఉత్సవ్‌లో పాల్గొనడానికి అర్హులు. ఒక ఆర్ట్ ఫామ్‌లో ఒక టీం లేదా వ్యక్తిగతంగా ఒకరు మాత్రమే పాల్గొనాలి. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి నవంబర్ 1 లేదా 2 తేదీల్లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పాటీల్లో పాల్గొంటారని ఏఎంవో కేశవపట్నం రవికుమార్ తెలిపారు. వోకల్ మ్యూజిక్, ఇన్‌స్టూమెంటల్ మ్యూజిక్, విజువల్ ఆర్ట్‌ఫామ్స్, డ్యాన్స్, థియేటర్, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్‌లో పోటీలు నిర్వహించారు. విజేతలు వీరే. వోకల్ మ్యూజిక్ (నయన శ్రేష్ఠ హార్వెస్ట్ స్కూల్), ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ (అసిఫియా ఫాతిమా ఆక్స్‌ఫర్డ్ స్కూల్), డ్యాన్స్ (జడ్పీహెచ్‌ఎస్ కైకొండాయిగూడెం), విజువల్ ఆర్ట్స్ (శ్రీజ జడ్పీహెచ్‌ఎస్ తెల్దారుపల్లి), థియేటర్ (హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్), ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ (లాస్య బ్లూమింగ్ మైండ్స్) విజేతలుగా నిలిచారు.



# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ

## నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం నవభూమి అక్టోబర్ 20 :** భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. రాపర్తి నగర్ వద్ద పార్టీ 58వ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు . సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ లాయర్ గంగాధర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు జె వెంకన్న బాబు, రవీంద్ర, బి ముత్తయ్య, డి వీరబాబు, బీబీ, నాగేశ్వరరావు, హుస్సేన్, షఫీ, కోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన బీఎన్నార్‌కు నంది అవార్డు

## బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్





**బూర్గంపాడు అక్టోబర్ 20 నవభూమి :** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జి సి ఎస్ వల్లూరి, ప్రగతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలామ్ జయంతి ని పురస్కరించుకొని వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులకు ఆదివారం రవీంద్ర భారతిలో అతిరథ మహారథుల చేతులమీదుగా అవార్డు ప్రధానోత్సవం జరిగిందిది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక నుండి బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ ని ఎంపికచేయడం మాకెంతో సంతోషంగా ఉంది. సారపాక కీర్తి పతాకాన్ని రాష్ట్ర నలుమూలల ఎగురవేసిన ప్రముఖ విద్యా వక్త, విద్యా విశారద బి ఎన్ ఆర్ విద్యారంగంలో విశేష కృషి చేసి వేలాది మంది విద్యార్థుల ఉన్నతికి మార్గదర్శి అయిన మహొన్నత వ్యక్తి నేడు రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నంది అవార్డు ను వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ముఖ్య అతిథులు మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు, సంఖ్యా శాస్త్రజ్ఞులు దైవజ్ఞ శర్మ, సినీ ఆర్టిస్ట్ ఎందరో అతిరథ మహారథుల చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా మున్ముందు కూడా ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని కోరుకుంటూ ప్రేమతో మీకు మా సుమధుర మందార మాలలు తెలియజేస్తున్న బ్రిలియంట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు.

# ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపిన ఇంగువ రమేష్





**బూర్గంపాడు అక్టోబర్ 20 నవభూమి:** బూర్గంపాడు గౌతమీపురం కాలనీ ముత్యాలమ్మ గుడి నుండి సోంపల్లి జెడ్పీ రోడ్ వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో 1.5 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేయించడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇటీవల రైతులు, ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ను కలిసి సమస్యను వివరించగా అందుకు స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో రైతులు, ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

# విలేఖరిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## స్థానిక డిఎస్‌పికి వినతి పత్రం అందించిన పాత్రికేయులు







**పాల్వంచ అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి,:** వ్యక్తి గత కక్షలను దృష్టిలో పెట్టుకొని, ఇల్లందు పట్టణంలో ఒక దిన పత్రిక (నవభూమి కాదు) లో విలేఖరి గా పని చేస్తున్న వ్యక్తి పై దారి కాచి, మరి దాడి చేసిన దుండగులను పట్టుకొని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించి, అనంతరం డి ఎస్ పి సతీష్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ ఇల్లందు పట్టణం లో విలేఖరి గా సేవల%శీ%దిస్తున్న నిట్టా సుదర్శన్ ఇటీవలే నిర్వహించిన ఎంఎల్సి ఎన్నికలలో ఒక పార్టీకి ప్రచారం చేశారనే కక్ష తో దారి కాచి దాడి చేయటం అమానుషమన్నారు. విలేకరి పై దాడి కి పాల్పడిన వారు ఎంతటి వారైనా పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. తీవ్ర గాయాలా పాలై ఖమ్మం లోని ఓ ఆసుపత్రి లి చికిత్స పొందుతున్న సుదర్శన్ త్వరగా కోలుకోవాలని కోరారు. తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షాకార్యదర్శులు వి కొండలరావు, సుభాని, సీనియర్ పాత్రికేయులు జైనుల్లా బుద్దీన్, చంద్ర నరసింహారావు, అబ్బురామ్, కే శ్రీనివాసరావు, పోటు పుల్లారావు, సంపత్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయు లు నజీర్, అల్లాడ రమేష్, శనగ రాంచందర్, బర్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

## గార్లలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**గార్ల, నవభూమి, అక్టోబర్ 20 :** తుఫాను ప్రభావం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించడాన్ని హర్షిస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గార్ల లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతును రాజు ను చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మాలోతు వెంకట్ లాల్, శంషాద్ బేగం, కట్టా శ్రీనివాస్, సత్య నారాయణ రెడ్డి, హాతీరాం, మన్నేపల్లి వెంకయ్య, చాంద్ మాల్, యాకుబ్ పాషా, కుమార్ గౌడ్, పృథ్వీ,మాన్ సింగ్, వెంకటేశ్వర్లు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# తెప్పోత్సవ దృశ్యం

## కన్నుల పండువగా

## శ్రీ వేట వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం



**గార్ల, నవభూమి, అక్టోబర్ 20 :** వేట వెంకటేశ్వరుడిగా జిల్లా ప్రసిద్ధి గాంచిన గార్ల శ్రీ వేట వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం మండలం పరిధిలోని మర్రి గూడెం సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట నున్న కోనేటిలో ఆదివారం కన్నుల పండువగా జరిగింది. ఆశ్వయుజ మాసం లో శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ వస్తుండగా స్వామి వారి కల్యాణంలో జరిగిన మూడవ రోజు తెప్పోత్సవం నిర్వహిస్తారు. ఇందుకై శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక అలంకరణ చేసిన పల్లకి లో ప్రతిష్టింపజేసి మేళతాళాలతో కోనేటి వద్ద తీసుకోచ్చి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య కోనేరు నీటి లో కలియతిప్పారు. గార్ల మండలం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులతో పాటు మహబూబాబాద్, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్, తదితర జిల్లాలను నుంచి భక్తులు తరలి వచ్చి స్వామి వారి తెప్పోత్సవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులతో పాటుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 22న దిశ సమావేశం నిర్వహణ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్ 20 :** అక్టోబర్ 22, మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 22న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు, జిల్లా అధికారులు అందరూ హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి జెడ్పీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పీ సి.ఈ.ఓ., డి.ఆర్.డి.ఓ., ఎల్.డి.ఎం., పోస్టల్ అధికారులు, జిల్లాలో నిర్దేశిత కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న అందరు అధికారులు, జిల్లా నోడల్ అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పకడ్బందీగా ఆవాస్ యోజన అర్బన్ ఇండ్ల ఆడిటింగ్.... హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు







**ఖమ్మం నగరం, నవభూమి, అక్టోబర్ 20 :** ఖమ్మం నగరంలో పేదల కోసం నిర్మించిన ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు తెలిపారు. ఆదివారం హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీ, మల్లెమడుగు లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం భాగస్వామ్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియను కేంద్ర బృందాలతో కలిసి నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ క్రింద లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఇండ్లు అందించిన వారి వివరాలను సేకరించి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా, మౌళిక వసతులు కల్పన, ఇంటిలో ఉన్న లబ్ధిదారుల వివరాలు పోర్టల్ లోని వివరాలతో సరి చూస్తూ కేంద్ర బృందం ఆడిట్ నిర్వహించింది. వైయస్సార్ నగర్ లో నిర్మించిన 204 ఇండ్లు, మల్లెమడుగులో నిర్మించిన 106 ఇండ్లకు ఆడిటింగ్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఆడిటింగ్ అనంతరం కేంద్ర బృందం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు, కాలనీలో కల్పించిన సౌకర్యాలు వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆడిటింగ్ బృందాలలో ఎస్.టి.ఎం. సాయి జ్ఞానేందర్, ఎస్.ఆర్.పి. చెన్న కేశవులు, ఏ.పి.సి. అంజగౌడ్, టిడబ్ల్యుఐడి డిఇ బి. రాజు, ఆర్ అండ్ బి ఏఇఇ కె. లక్ష్మీనారాయణ, హౌజింగ్ సిఎల్టిసి సిరాజ్, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి రైతు భరోసా అందించాలని నిరసన

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 20 :** రైతులకు వర్షాకాల రైతు భరోసా అందించక పోవడంపై రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు మీనవోలు గ్రామంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సాంబశివ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా ప్రతి రైతుకు వర్షాకాల రైతు భరోసా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీ లను నిలబెట్టు కోలేదని, రైతులను మోసం చేశారని విమర్శించారు.రైతుబంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి,జడ్పిటిసి శీలం కవిత, మాజీ ఎంపీపీ రామ కోటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీలు సగ్గుర్తి కిషోర్ బాబు,మల్లికార్జున రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, దేవరకొండ రవి,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# అడ్వాన్సడ్ ట్రైనింగ్ సెంటర్లను యువత సద్వినియోగం చేసుకోవాలి

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి :** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ల ను నియోజకవర్గం యువత సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఏ టి సి సెంటర్ ఏర్పాటుచేసిన 6 కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో అత్యధిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ (1 సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ), అడ్వాన్స్డ్ సి ఎన్ సి మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు ), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్సరాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న వారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ప్రవేశం పొందదలిచినవారులో ఆన్లైన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కి వచ్చి ప్రవేశం పొందగలరు. ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గం లోని యువతి యువకులు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

# రైతుబంధుపై రిక్త‘హస్తం’

**ఖమ్మం-నవభూమి :** వానకాలం ముగిసినా రైతుబంధు జాడ కరువైంది. రైతులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసినా కాంగ్రెస్ ప్రభుత్వం నయా పైసా విదల్చలేదు. యాసంగి వచ్చినా డబ్బులు జమ చేయకపోవడంతో జిల్లావ్యాప్తంగా సుమారు 3.10 లక్షల మంది సాగు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.అప్పులు తెచ్చి పంటలు సాగు చేసిన రైతులు వాటికి వడ్డీలు కట్టలేక తంటాలు పడుతున్నా ప్రభుత్వం మాత్రం రైతన్నలపై కనికరం చూపడం లేదు. బీఆర్ఎస్ అధినేత, గత ముఖ్యమంత్రి కేసీఆర్.. అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతులను ఆదుకోవాలని, భవిష్యత్‌లో రైతులు అప్పుల జోలికి వెళ్లొద్దనే ఉద్దేశంతో 2018లో రైతుబంధు(పంటల పెట్టుబడి) పథకాన్ని తీసుకొచ్చారు. పథకం కింద తొలి రెండేళ్లలో ఎకరానికి రెండు సీజన్లకు కలిపి రూ.8వేల చొప్పున రైతుల ఖాతాల్లో డీబీటీ రూపంలో జమ చేశారు. తర్వాత సాగుకు పెట్టుబడి పెరుగుతున్న నేపథ్యంలో 2020 సంవత్సరం నుంచి మరో.2 వేలు పెంచి.. ఎకరానికి రూ.10 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా పథకం అమలు కావడంతో పొరుగు రాష్ట్రాలు సైతం ఈ పథకంపై అధ్యయనం చేశాయి. చివరికి కేంద్ర ప్రభుత్వం సైతం ‘పీఎం కిసాన్’ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భం ఉంది. కరువైన ‘భరోసా’.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ‘రైతు భరోసా’ పేరుతో ఎకరానికి రూ.15 వేల చొప్పున అందజేస్తామని రైతులకు హామీ ఇచ్చింది. తీరా అధికారం చేపట్టిన తర్వాత నాటి నుంచి రైతు భరోసా అమలును వాయిదాల పేరుతో కాలయాపన చేస్తూ వస్తున్నది. ఈ క్రమంలో వానకాలం ముగిసి.. యాసంగి వచ్చినా రైతు భరోసా అమలు మాత్రం ఏకోశాన కనిపించడం లేదు. సర్కార్ నుంచి ఏమాత్రం సాయం అందకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కర్షకులు మండిపడుతున్నారు. నమ్మించి నట్టేట ముంచారని వాపోతున్నారు.



# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్-2024 పోటీలకు తెల్దారుపల్లి విద్యార్థిని ఎంపిక



**ఖమ్మం రూరల్, నవభూమి, అక్టోబర్ 20 :** రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్-2024 పోటీలకు మండల పరిధిలోని తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.శ్రీజ ఎంపికయినట్లు పాఠశాల ఆర్ట్ ఉపాధ్యాయుడు పాము నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఖమ్మంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్-2024 పోటీల్లో ‘త్రిడి ఆర్ట్ ఫాం’ విభాగంలో ఎం.శ్రీజ ప్రథమ స్థానం సాధించిందని వివరించారు. నవంబర్ 1, 2 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎం.శ్రీజ పాల్గొననుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన శ్రీజ, చిత్రకళ ఉపాధ్యాయుడు పాము నాగేశ్వరరావును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతిసుధ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తమ్మినేని కోటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, జక్కంపూడి కృష్ణ, మడిపల్లి వెంకన్న, రాజశేఖర్, రంజాన్, శ్రీను, రమేష్ తదితరులు అభినందించారు.

# భారాస ధర్నాలు.. మొసలి కన్నీరులా ఉన్నాయి: మంత్రి తుమ్మల



**ఖమ్మం-నవభూమి :** రైతు రుణమాఫీపై భారాస ధర్నాలు.. మొసలి కన్నీళ్ల మాదిరి ఉన్నాయన్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 16వ డివిజన్ శ్రీ రాంనగర్ లో ఆదివారం రూ.1.95 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మ ఖమ్మం నగరంలో కలిసిన విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. పరిసరాలు పరిశు భ్రత విషయంలో ఎవరూ రాజీ పడొద్దని కోరారు. ఎన్నికల ప్రచారంలో ప్రశాంతమైన భూ కబ్జాలు దందాలు లేని ఖమ్మం కావాలని అడిగారని గుర్తుచేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో ఖమ్మం నగరం అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు. అధికారంలో ఉన్నపుడు రైతులకు అన్యాయం చేసిన భారాస నేతలు నేడు శ్రీ రంగ నీతులు చెబుతున్నారనీ ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేసారనీ చెప్పారు. అధికారంలో ఉన్నపుడు సాగులో లేని భూముల కి రైతు బంధు పేరుతో వేల కోట్లు ప్రజాధనం దోచి పెట్టారనీ విమర్శించారు. కార్యక్రమంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య, గిడ్డంగుల ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హెూటళ్లలో ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు

**ఎదులాపురం-నవభూమి :** రాష్ట్రవ్యాప్తంగా పలు హెూటళ్లపై ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు దాడులు చేస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ ఆదిలాబాద్ పట్టణంలోనూ ఆదివారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు హెూటల్స్ తో పాటు స్వీట్స్ షాప్ లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధ రంగులతో పాటు కుళ్లిపోయిన మాంసాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. అనంతరం నిబంధనలు పాటించని హెూటల్స్, స్వీట్ షాప్స్ యజమాన్యాలకు నోటీసులు అందజేసినట్లు బృందం హెడ్ వి.జ్యోతిర్మయి తెలిపారు.